# 'ఉపవాసం'

ఎ.వి.వి.ఎస్.ఎస్.ప్రసాద్

"హర! హర! మహదేవ శంభో శంకర! పార్వతీశ!... ఓరేయ్ శంభూ! అమ్మాయి పూజయ్యిందిరా...?" అంది కాంతమ్మ వున్న ఒక్క పన్నుని విచిత్రంగా కదులుస్తూ-

"అవ్వలేదు... అప్పుడే గంట దాటింది... దర్శనం బాగా జరిగిందా?" అని తల్లిని ప్రశ్నించాడు కట్టుడు పళ్ళతో-

"అయిందిరా నాయినా... ఎంత జనమనుకున్నావ్?... అమ్మయ్య..." అంటూ అరుగు మీద కూర్చుంది కాంతమ్మ.

"పిల్లలందరూ వుంటారా ఉపవాసం?"

"ఆ..." అన్నాడు పేపర్ చదువుతూ శంభు.

"ఏడాదికోసారి శివరాత్రి... ఈరోజు ఉపవాసం వుంటే బోలెడు పుణ్యం..."

"ఏం ఉపవాసమో... చంపుకు తింటున్నారు",

"ఏమిట్రా ఆ మాటలు... ఏడాదికోసారి..."

"మీకేం... అంతా బాగానే వున్నారు... ఎటొచ్చీ ఖర్చు నాది"

"ఖర్చు...ఖర్చు...ఖర్చు... ఎప్పుడూ వెధవ లెక్కలే కానీ... ఓ పుణ్యదినం..."

"చాలు చాల్లే... భక్తి పుణ్యం గట్రా అంటూ ఉపవాసమని లేవదీశావ్... ఇప్పుడేమో?"

"ఏమిట్రోయ్ ఏమిటే? ఏమయినా బుద్ధుందా?... ఏదో 'బుడతలు' వుంటామంటున్నారు... నీకొచ్చిన నష్టమేముంది?" అందరూ కలిసి పట్టుమని పది మంది కూడా లేరు... ఎనిమిది లీటర్ల పాలంటే తెప్పించావా?... ఇందాక కాఫీ అడిగితే, అప్పుడే పాలు అయిపోయాయిట... అసలు ఎనిమిది లీటర్లు ఏం చేసినట్టు... పది గంటలు అయ్యిందో లేదో..."

"నీకు కాఫీ యివ్వనంత మాత్రానా... అయినా అడుగుతా ... అమ్మాయీ..."

"ఇదిగో నువ్వేమి అడగక్కర్లేదు... ఇప్పటికే గంట దాటింది. ఇంకో గంట అవుతుంది..." అని ఆవిడ వైపు నుండి మూపు తిప్పేశాడు! ఇంకా అటువైపు చూస్తే దీర్ఘంగా వాయిస్తుంది.

"అవున్రా అబ్బాయ్... వుప్పుడు పిండి విసిరిందా?" అని అడిగింది. శంభు ఏమి మాట్లాడలేదు.

"సమాధానం చెప్పడం భాగ్యమా... ఉహ్".. అంటూ లోపలికి వెళ్ళింది.

** ** **

శంభు సాధారణ గుమాస్తా... శంభు తల్లి



కాంతమ్మ... అందరికి వచ్చినట్టు వాళ్ళకి వచ్చింది "మహాశివరాత్రి"

మొదట కాంతమ్మ ఒక్కతే ఉపవాసం వుంటుందన్నారు. తరువాత శంభు భార్య శ్రీమహాలక్ష్మి కూడా అత్తగారికే ఓటేసింది. ఇహ జన్మానికో శివరాత్రి కదా అని శంభు కూడా రంగంలోకి దిగాడు. తల్లి, నాయనమ్మా, తండ్రి ఉపవాసం చేస్తున్నారని తెలుసుకున్న పిల్లలు 'పాలో' మంటూ తల్లి దండ్రి మామ్మలకి వంత పాడారు. కసురుకున్నా తల్లి పిల్లలని 'బుడతలంటూ" సపోర్టు చేసేసరికి ఏమి మాట్లాడలేక పోయాడు శంభు.

రేపు శివరాత్రి అనగా శంభు చేతికో 'భారీ లిస్టు' యిచ్చారు.

అందులో:

ఎనిమిది లీటర్ల పాలు, మంచి రకం పాత బియ్యం నాల్గు కేజీలు, కర్ బోజి నాల్గు కేజీలు, ఖర్జూరం రెండు కేజీలు, పుచ్చకాయలు-ఆరు, అరటి పళ్ళు ముప్ఫై, ద్రాక్ష పళ్ళు రెండు కేజీలు మాత్రమే కాకుండా, ఉపవాసం రోజు 'శోష' రాకుండా అప్పుడప్పుడు తాగడానికి పెద్ద సైజు హార్లిక్స్ సీసా-!

లిస్టు చూసేసరికి స్పృహ తప్పినట్టయి, 'ఏమిటిది' అని గావుకేక లాంటి కేకపెట్టి, కాంతమ్మని పిల్చి, సంజాయిషి చెప్పించుకొని, సమాధానం చెప్పలేక, ఆవిడ్నీ సమాధాన పర్చలేక, అన్నింటికి ఒప్పుకొని తల గట్టిగా మొత్తుకొని, ఆ చెంపా ఈ చెంపా మరింత గట్టిగా వాయించుకొని, నెత్తి మీద గడ్డి పరకల్లా వున్న వాల్గు వెంట్రుకల్ని వూడకుండా ఓ మోస్తరు గట్టిగా లాక్కుని, పిల్లల్ని సందర్భం లేకుండా తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి, కాంతమ్మచేత తిట్లు తిని, 'మోక్షం' కళ్ళ ముందు సినిమా స్కోప్, టాడోవీ, ఈస్ట్మన్ కలర్‌లో ప్రత్యక్షమైనట్టయ్యి" ఈసారికి ఇలా కానిచ్చేద్దాం" అని నిశ్చయించుకొని లిస్టని పదే పదే చదువుకుంటూ అన్ని 'సప్లై' చేసి 'సప్లయిర్'గా తన కర్తవ్యాన్ని పూర్తి చేశాడు.

** ** **

మహాశివరాత్రి వచ్చేసింది.

కథ కాంతమ్మ గుడి నుండి రావడంతో ప్రారంభమయి, ఇలా నడుస్తోంది...

# శివలీల

విమల సౌరభ కవితమై వేగుబోక
శివ! శివా! యంచు పీతెంచె పవన మొందు-
భవ! భవా! యంచు జలములు ప్రతినదించె
కొసరి భక్తుల గొంతుతో గొంతు కలిపి.

భూతహితమును గోరి సంప్రీతి మీర
హాల హలమును గళమునందవ ధరించి-
అవ్య యానంద పదము జీవాళి కొసగు
స్వామి! శివదేవ! రావయ్య! భూమిపైకి.



చిత్రకారు · K·N·L·S· జ్యోతి ·

పాణితలమున నొక భిక్ష పాత్ర దాల్చి
దిక్కు దెసలేని బడుగట్ల తిరిపమెత్తి-
చెక్కు చెదరని సిరులు సంశ్రితుల కొసగు
వింత భిక్షువు! రమ్మ! మా వీథివైపు.

వారె! ఉపవాస నియమ ధూర్వహులు వీరె!
ఆ నిశాత్యయ జాగరగ్లాన దేహు-
లదిగో! భవదీయ నామ సాహస్ర జపన
ముఖర ముఖులెన్న భక్త సముద్రు డీవు!

ఒక్క మానవు లననేమి ఉర్విలోన
అక్కజమ్ముగ నేడు తిర్యక్కు లెల్ల
నిట్టు పాసము లొనరించె, నిద్రకాచె
భక్తవత్సల! శివరాత్రి పర్వవేళ!!!

-శనగన నరసింహస్వామి

అరగంట తరువాత వంటింటి వైపు నుండి అరుగు మీదకో కేక దూసుకు వచ్చింది కాంతమ్మ గొంతులో-

"ఒరేయ్ శంభూ... ఇప్పుడు పిండి అర కుంచెడు విసిరాను. ఈ మిగిలింది కాస్త సాయం పడ్తావూ?"

"ఊ" అనకపోతే, అమ్మ కంఠం గుర్తొచ్చి, ఆ కేక వీథి అరుగు దాటి మార్కెట్‌లో పడుకుండా-

"వస్తున్నానే బాబు... అంత పెద్ద కేక లెందుకు?... వూళ్ళో వాళ్ళందరికి నేను విసిరానని తెలియాలా?" అంటూ అరుగు మీంచి కదిలాడు అప్పటికే సగం విసిరేసింది.

"ఈ కాస్త పడుదూ... మీ నాన్నగారు బ్రతుకున్నప్పుడు అవలీలగా అరచేత్తో ఆరు కుంచాల్ని విసిరే వారు. అయినా ఆ కాలంలో" అరవైదాటి నావిడ 'ఇరవై' ల్లోకి వస్తుంటే మళ్ళీ ఎన్ని 'యవ్వన సంఘటన' లెదుర్కోవాలో, ఏ అవాంఛనీయం యేర్పడుతుం దోనని-

"అమ్మా... నాన్న సత్తా నాకు తెలీదనా? పాతికేసి దమ్ములు వీళ్ళు ఎంత యీజీగా తోడేశేవాడు" అన్నాడు.

మొదట సంభమే ననుకున్నా తరువాత తెలిసింది. విసరడం కూడా ఓ ఆర్టని-

విసరడం పూర్తయేసరికి శ్రీమహాలక్ష్మి పూజ య్యింది.

'పిండి' తయారయ్యే సరికి తెలిసిన విషయమేమి టంటే తను నిన్న రాత్రి తెచ్చిన పళ్ళన్నీ పిల్లలు అప్పటికే 'చిలక 'కొట్టుడు కొట్టారని' -సగానికి సగం కరిగి పోయి, వాళ్ళ కడుపుల్లో కలిసి పోయా.. యని,

'హతవిధీ! అనుకొని "ఒరేయ్ పిల్లలూ! ఉప వాసాన్ని 'విత్ డ్రా' చేస్కోండ్రా" అంటే "దైవ భక్తులం... శైవ భక్తులం... ఏడాదికో శివరాత్రి..." అన్నారు. వాళ్ళకెలాగు కాంతమ్మ సపోర్టు వుందిగా-

ఫలహార కార్యక్రమమయ్యింది.

సాయంత్రం నాల్గింటికి.

"శంభూ...పళ్ళు అయిపోయాయిట... ఇంకా పుచ్చకాయలు, అరటి పళ్ళు కొద్దిగా మిగిలాయనుకో... ఏమిటో, అవి తినలేక పోతున్నా. ఎండు ద్రాక్ష బలంగా వుంటుంది 'బుల్ కోజ్' (గ్లూకోజ్) ఓ ప్యాకెట్‌తే అలాగే రంగడికి చెప్పు చిక్కటిపాలు తెమ్మని" ఓ క్షణం కూడా ఆలోచించకుండా చొక్కా వేసుకొని కదిలాడు, మరో నిమిషం ఆగితే లిస్టు ఎంత సాగుతుందోననే భయంతో.

అప్పట్లో కూడా అంతే, ఇంతమంది పిల్లలెందుకు అంటే,

"పిల్లల్లేని వాళ్ళు పిల్లల్ని పెంచుకుంటున్నారు. హాయిగా పుడ్తుంటే నీకేమొచ్చింది" అని నిలదీసింది కాంతమ్మ. కాంతమ్మ భర్త ఏమీ అనలేదు, ఆయన ఏమన్నా అంటే 'మొగుడని' సెకను కూడా ఆలోచించ కుండా 'మొట్టికాయలు' వేసేది, ఆ మొట్టికాయలు ఎక్కువై ఓ రోజాయన 'టప్పు' మన్నాడు. కావలసినవి తీసుకొస్తూ, గుమ్మంలోకి అడుగు పెడ్తుంటే అతి తక్కువ 'టోన్'లో కేవలం ఆ వీథికే విన్పించే స్థాయిలో విభిన్న గొంతులు విన్పిస్తున్నాయి.

"ఎవ్రరాబాబు!" అనుకుంటుంటే, వాళ్ళు స్వయానా కాంతమ్మ మిత్రులు, వీళ్ళందరూ రోజు భోజనాలయ్యాక శంభు వాళ్ళ యింటి అరుగు మీదకి చేరి హిమాచలం నుండి కన్యాకుమారి వరకు జరిగే రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్ని, దేశ, విదేశీ సమస్యల్ని నాయకులకన్నా క్షుణ్ణంగా చర్చించి, తాము నాయకులు కావందుకు కించిత్ బాధపడ్తూ! ఓ వేదాంతపు నవ్వు సామూహికంగా నవ్వుకునే వాళ్ళు. వాళ్ళని శంభుకి పరిచయం లాంటి పరిచయం చేసి, వాళ్ళు 'ఇక్కడే వుంటారని, రాత్రికి అందరూ సామూహిక జాగరణ చేయడానికి నిశ్చయించుకున్నామని, భజన కార్యక్రమం కూడా వుంటుందని" ఖండితంగా చెప్పింది కాంతమ్మ.

శంభు స్థితి మీరే వూహించుకోండి!

ఇంతలో

"నాన్నా-సినిమా-డబ్బులు" అని చివర నుండి రెండో పిల్లాడు, మొదటి నుండి మూడో పిల్ల అడిగేసరికి ఆలోచించకుండా, ఆలోచించినా ఫలితం లేదని, డబ్బు లిచ్చేశాడు. ఇలా సాగింది మహాశివరాత్రివాడు కథ! ఇప్పటికే ఆనాడు జరిగిన ముఖ్యమైన 'నిజాలు' రాసేసి 'శంభు' కోపానికి గురయ్యాను- అందుకే ఇక క్లుప్తంగా ముగించేస్తాను-

ఆ రాత్రి కాంతమ్మ అండ్ బృందవ్ః భజన కార్యక్రమంతో జాగరణ, పిల్లలు సినిమాతో జాగరణ చేశారు.

శంభూ చేశాడు జాగరణ!

అందరిలా దైవాన్ని స్మరిస్తూ కాదు, ఖర్చు చూసు కుంటూ, లెక్కలు వేసుకుంటూ-

మామూలుగా 'పది' రూపాయిలు ఖర్చయితే, ఉప వాసం రోజు 'యాభై' రూపాయిలు ఖర్చవుతుంది అని లెక్కలో తేలింది. ఉపవాసం ఇంత ఖరీదా?

["మధ్య తరగతి జీవితాల్లో 'ఉపవాసం' కూడా 'కష్ట'మని చెప్పడమే ఈ రచన ముఖ్య వుద్దేశం కానీ... మరేది కాదు!"]